పూనా బజార్లో కనిపించిన సమయను చూడనట్టుగానే ఉందామనుకున్నాను. కానీ, చాలా రోజులుగా పరిచయమయిన ముఖాన్ని, ఇంతకాలం తరవాత చూడాలనే కుతూహలాన్ని అణుచుకోలేక ఆటే చూశాను. ఆమె చూపు అంతకుముందే నా మీద ఉన్నాయి. నేను చూడడంతో మరల్చుకోబోయింది.

కానీ, అప్రయత్నంగా, ''సమయా!'' అనేశాను.

''హల్లో గిరీ!'' అదే కంఠం. ఏ మార్పూ లేని మాధుర్యమయిన కంఠంలో నిర్లిప్తత మాత్రం ధ్వనించింది.

''ఎలా ఉన్నావు, సమయా? అమ్మావాళ్ళు?'' అడిగాను.

''అంతా బాగానే ఉన్నారు. నీవిక్కడి కెలా వచ్చావు? మీ శ్రీమతి గారు...?'' ఇంకా అడగబోయింది.

అడ్డు తగిలాను —''ఇక్కడెందుకు? అలా హోటల్లో పోయి మాట్లాడుకుందాం, రా!''

''తొందరగా వెళ్ళాలి'' అంటూ, అయిష్టంగానే నన్ను అనుసరించింది.

హోటల్లో కూర్చున్న తరవాత ఆమెనే పరిశీలనగా చూస్తున్నాను.

''ఏం? అలా చూస్తున్నావ్? నేనేమయినా మారిపోయానా?'' కళ్ళు పెద్దవిచేసి అడిగింది.

''లేదు. ఏం మార్పు వచ్చిందా అని చూస్తున్నాను. ఏమీ మారలేదు'' అన్నాను.

''ఫర్వాలేదు. మాట్లాడ్డం నేర్చుకున్నావు. మీ ఆవిడ నేర్పిందా? మరయితే మీ కేమయినా పిల్లాపాపా?'' మామూలుగా, ఫ్రీగా అడిగింది.

చెప్పాను.

''మా వివాహం సంగతి ఎలా తెలిసింది నీకు?'' ఆశ్చర్యంగా అడిగాను.

''సీతాపతి చెప్పాడు'' అంది.

సీతాపతి సంగతి రావడంతో ప్రశ్న అడిగే వంతు నా దయింది. ''సీతాపతి ఇక్కడే ఉన్నాడా? పిల్లలా?'' అడిగాను.

ఆమె ముఖంలోకి చూస్తున్న నేను, ఆమెలోని మార్పును స్పష్టంగా గమనించ గలిగాను. ఆ మార్పు ఎలాంటిదయినా, అసంతృప్తి మాత్రం కొట్టవచ్చినట్లు కనిపించింది.

ఆమె సమాధానం చెప్పలేదు వెంటనే.

ఇంతలో టీ వచ్చింది. తాగినంతసేపూ ఎవరమూ మాట్లాడలేదు. పూర్తి అయిన తరవాత మళ్ళీ నేనే అడిగాను: ''ఎలా ఉన్నాడు సీతాపతి? ఏం చేస్తున్నాడు?''

''మాకేం? బాగానే ఉన్నాం!'' ముఖాన కొట్టినట్టయింది జవా




ఆర్. వి. చలపతిరావు

**అసత్యం పలకడం మహాపాపం అయినా కొన్ని సందర్భాలలో అసత్యాన్ని ఆశ్రయించడం తప్పు కాదని పెద్దలు అన్నారు. మోసమూ అలాంటిదే. ఏదో ఒక కారణం చేత ఇతరులను మోసగించడం అనివార్యం కావచ్చు. దానివల్ల ఇతరులకన్నా మోసగించినవారే అధికంగా నష్టపోవడం జరుగుతుందని తెలుసుకొనడం మాత్రం కష్టం.**

బుతో. ఆశ్చర్యపోయాను.

తెరుకొనే లోపుగానే, "ఏమనుకోకు, గిరీ!" అంది. వెంటనే టైమ్ చూసుకుని, "నేను వెళతాను, బాబు నాకోసం చూస్తుంటాడు. రేపాదివారం మీరు మా ఇంటికి రండి! అన్నీ మాట్లాడుకుందాం. ఇదిగో నా అడ్రెసు" అని చెప్పి, నా అడ్రెసు కూడా తీసుకుని, "వెళ్దాం" అంది నిలబడుతూ.

నాకేమీ మాట్లాడను తోచలేదు.

బయటికి రాగానే, "వస్తా, గిరీ! ఆదివారం తప్పక వస్తారు కదూ?" అంటూ క్షణాల్లో దూరమయిపోయింది.

నే నొక్కడినే మిగిలాను. నా ఆలోచనల కంతులేదు. ఆమె ప్రవర్తన నా కర్థం కాలేదు. సీతాపతి సంగతి ఎత్తగానే ఎందుకలా అయిపోయిందో!

దాదాపు మూడున్నర సంవత్సరాల క్రితం జరిగిన సంఘటనల జ్ఞాపకాలు నాలో రెక్కలు విప్పుకున్నాయి.

నే నా ఏడే చదువు ముగించి, నాగపూరు నగరంలో ఉద్యోగంలో చేరాను. గాంధీ నగరులో రెండు గదుల ఇల్లు (వాటా) తీసుకొని ఉండేవాణ్ణి.

ఆ ఇల్లే ఈ కథకు రంగస్థలం కాబట్టి దాన్ని గురించి కొంచెం చెప్పడం అవసరం. ఆ ఇంట్లో ఒక వరండా, ఐదు గదులు ఉండేవి. ముందున్న రెండు గదులు, వరండా—ఇంటి యజమాని దేష్‌పాండే కింద ఉండేవి. విశాలమయిన ఒక గదిలో చిన్న మహారాష్ట్ర కుటుంబం ఉండేది. మిగతా రెండు గదుల్లోను నేను.

దేష్‌పాండే ఈ మధ్యనే గవర్నమెంట్ ఉద్యోగం చేసి రిటైరయ్యారు. ఆయనకిద్దరు కూతుళ్ళు, ఒక కొడుకు. పెద్ద కూతురుకు పెళ్ళి అయి అత్తగారింటికి వెళ్ళిపోయింది. ఆ తరవాత కూతురు సమయ — బి. ఎ. చదువుతూండేది. తరవాత కొడుకు హైస్కూలులో చదివే వాడు.

సమయకి కొంచెం ఇంగ్లీషు చెప్పమని వాళ్ల నాన్న నాతో చెప్పాడు. నే చదివిన ఎమ్. ఎ. ఇందుకోసం పనికి వస్తుందని నే ననుకోలేదు. అయినా, ఆ అమ్మాయి రావడం చాలా అరుదు.

కొన్నాళ్లదాకా నేను సమయతో ఎక్కువగా మాట్లాడలేదు. కారణం, నాకు హిందీ బాగా రాకపోవడమే. ఆమె కొంచెం సోషల్‌గా ఉండేది.

నాకు గార్డెనింగ్ అంటే కొంచెం ఇంటరెస్ట్. నా భాగం ముందు పూల చెట్లు అవీ ఉండేవి. అప్పుడప్పుడు నేను నీళ్లు పోస్తూండేవాణ్ణి. పాదులు చేస్తూండేవాణ్ణి. ఒక్కో ఆదివారం ఆమె వచ్చి అనేది—"ఇవాళ మీవంతు. నీళ్లు పోయండి మొక్కలకు" అని.

ఇలాగే మా పరిచయం తక్కువ కాలంలోనే పెరిగి, ఏకవచన సంబోధనలోకి వచ్చింది.

ఆమెను కేవలం నా స్నేహితురాలుగా మాత్రమే చూచాను. ఆమె నన్నెలా అనుకుందో నా కనవసరం.

తరవాత...

ఒక్క గదిలో ఉంటున్న మహారాష్ట్ర కుటుంబం బదిలీమీద వెళ్లిపోయింది. అలవాటు ప్రకారం ఇంటికి టు లెట్ బోర్డ్ వేళ్లాడింది.

ఎక్కడున్నాడో ఏమో సీతాపతి వచ్చాడు, రూమ్ వెదుక్కుంటూ.

నే నా రోజు టూరుకి వెళ్లాను. ఇంటి యజమాని అతన్ని సాయంత్రం రమ్మన్నాడుట. మాటల సందర్భంలో నా పేరూ, ఊరు సీతాపతి చెవిని పడ్డాయి. ఇంకేం, సీతాపతి ఎగిరి గంతేసి, మా పూర్వ పరిచయానికి రంగులు పులిమి ఆయన ఎదట పరిచేశాడు. ఇంక మీ కభ్యంతరమేమిటని అడ్వాన్సిచ్చి, సాయంత్రమే వచ్చి చేరాడు రూములో.

నేను రాగానే, దేష్‌పాండే జరిగిందంతా చెప్పాడు, ఫార్మలిటీ కోసమే! "ఇతను మీ స్నేహితుడటగా" అనికూడా అనేశాడు.

"ఏదో లెండి!" అన్నాను, ఏమీ మాట్లాడలేక.

యజమాని కొంచెం చిన్నబుచ్చుకున్నాడు, ఆయన ఊహించినట్లు నేను సీతాపతిని గురించి చెప్పకపోవడంలో.

సీతాపతి నిజస్వరూపం నాకు తెలియందేం కాదు. నేనూ, అతనూ గుంటూరు ఎ. సి. కాలేజీలో బి. ఎ. చదివేటప్పుడు క్లాసుమేట్లం. డబ్బున్నవాడిలా కనిపిస్తాడు. ఆర్టిస్ట్—కార్టూన్లు, వ్యంగ్య చిత్రాలు గీస్తూ ఉంటాడు. రచయిత—కథలూ, పాటూ రాస్తూ ఉంటాడు. అచ్చవుతుండేవి అప్పుడప్పుడూ. మంచి వక్త అన్న పేరు కూడా ఉంది. నటుడు — కాలేజీ డ్రామాల్లో నటిస్తుండేవాడు. జీవితంలో కూడా నటిస్తూంటాడని [illegible] ఎవరికీ తెలియదు.

అమ్మాయిలు ఇలాంటి వాళ్లంటే మహా మోజు. ఆకర్షించుకోడానికి ఇన్ని క్వాలిఫికేషన్సుగా భావిస్తారేమో. కాలేజీలో ఇతనొక హీరో. ప్రతి అమ్మాయీ తన నే హీరోయినుగా ఊహించుకుంటూంటుందేమో! అందువల్ల అమ్మాయిలు ఇతనితో చాలా సోషల్‌గా ఉంటారు. తోటి విద్యార్థులకు ఇతని మీద కొంచెం అసూయ కూడా.

ఇదే బహుశా ఇతను దిగజారిపోవడానికి కారణం అయివుంటుంది. అలాంటి బలహీనురాలే మార్గరెట్. ఆమె అతని స్వార్థానికీ, కాంక్షకు బలి అయిపోయింది, పాపం. ఇద్దరూ కాలేజీ ఫంక్షన్సు డ్రామాల్లో పాల్గొనేవారు. అలా వారి పరిచయం వృద్ధి అయింది. మార్గరెట్ కాలు జారింది. తనను పూర్తిగా అర్పించుకుందతనికి. ఫలితం, తనలో పెరుగుతున్న సీతాపతి బిడ్డతో దిక్కుతోచక, అభిమానంతో అవమానం పాలు కాలేక ఆత్మహత్య చేసుకుంది. ఆ నాటితో ఒక కథ ముగిసింది.

—ఇలాంటివి సీతాపతికి లెక్కకావు.

అటువంటి సీతాపతి, పక్కలో బల్లెం లాగా చేరాడు ఆ ఇంట్లో.

'ఇదీ సీతాపతి నిజస్వరూప'మని బయటపడితే, అతని స్నేహితుడుగా ఉన్న నేనూ అనుమానింప బడతాను. నాకు చెడ్డపేరు రావడం ఇష్టంలేదు.

ఇన్నాళ్ల తరవాత కూడా సీతాపతి తన బుద్ధి మార్చుకోకుండా ఉంటాడా అని సరిపెట్టుకొని ఊరుకోడం మినహా నే నేమీ చేయలేకపోయాను. పిరికి వాణ్ణి!

అతనూ, నేనూ మామూలుగానే స్నేహితులం ఇక్కడ.

* * *

కొన్నాళ్ళు గతంలోకి జారిపోయాయి.

హఠాత్తుగా ఇంటి యజమాని తనకున్న వాటిని ఇహంలో విడిచి, స్వర్గలోకానికి ఎగిరిపోయాడు!

మరో మొగదిక్కు లేని ఆయన భార్య రజనీబాయి ధైర్యంగా, ఆత్మ



పూలలో పొదిగి...    చిత్రం—డి. లలిత (వరంగల్లు)

విశ్వాసంతో కొడుకు, కూతుళ్లతో కాలక్షేపం చేయసాగింది.

తరవాతి రోజుల్లో సీతాపతి, సమయల పరిచయం మరింత గట్టి పడింది. ఇది సుస్పష్టం.

ఇది ప్రమాదమని నాకు తెలుసు. అదే సమయకి పరోక్షంగా చెప్పి చూశాను కానీ, లాభం లేకపోయింది.

ఇది నాకో కొత్త అనుభవం: నా తోటి వాడయిన ఆచారికి, ఇంట్లో ఎంత వ్యతిరేకంగా ఉన్నా మద్దతిచ్చి ప్రేమవివాహం జరిపించి పెద్ద మనిషిగా చెలామణి అయ్యాను.

ఉద్యోగంలో చేరీ, తనపై ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులకు డబ్బు పంపని రాజుని చీవాట్లు పెట్టి, వాళ్ల నాన్నచేత గౌరవింప బడ్డాను. ఎమ్. బి. చదువుతున్నానని ఇంటినుండి డబ్బు తెప్పించుకుంటూ జల్సాగా గడిపి, బి. ఎస్‌సి. ఫెయిలయిన వెంకట్రావు కేసులోకూడా ఘనత సంపాదించాను. ఇవి నాలో నాకు లేని పెద్దరికాన్ని సృష్టించిపోయాయి.

ఇది పురస్కరించుకొని సీతాపతికి ఉద్బోధ చేశాను. "సీతాపతీ! మనం వేరే రాష్ట్రానికి పొట్ట చేతపట్టుకొని వచ్చాం. ఇక్కడ మన కెవరూ దిక్కు లేరు. తప్పొప్పులు మనకు మనమే నిర్ణయించుకొని జాగ్రత్తగా ఉండాలి. మన మంచితనమే మనకు రక్ష. వయసువల్ల మన మేదయినా తొందర పడవచ్చు. కొంచెం జాగ్రత్తగా ఉండడం మంచిది."

చిరునవ్వు నవ్వాడు— 'నువ్వా నాకు చెప్పేదన్నట్లు.

తరవాత సూటిగానే చెప్పాను: "సమయ అమాయకురాలు, ఆమె నేమీ చెయ్యబోకు."

వాడిలో ఆవేశం ఎక్కువయింది. "నువ్వు నా కారక్టర్ని విమర్శి స్తున్నావా?" అన్నాడు.

"నేను విమర్శించే కంటే నువ్వే విమర్శించుకో, బాగుంటుంది" అన్నాను.

సీతాపతిఏదోఅనేలోగానే, "సమయకి కూడా మార్గరెట్ గతి పట్టకుండా నువ్వే ఇక్కడినుండి తప్పుకుంటే మంచిది" అని అక్కడి నుంచి వచ్చేశాను.

• • •

రెండు రోజుల తరవాత రజనీ బాయి నన్ను పిలిపించింది. "గిరి! మీరింతవరకూ మంచివా రనుకున్నాను. మీ వల్ల మా కుటుంబం రచ్చ కెక్కడం నా కిష్టంలేదు. వెంటనే ఇల్లు ఖాళీ చెయ్యండి."

నిర్ఘాంతపోయాను.

అప్పుడు సమయలో ఉన్న తృప్తి, రజనీబాయి ముఖంలో కనిపించిన అసహ్యం, లేదా ఛీత్కారం నాకు కొంచెం పరిస్థితిని బోధపరిచాయి.

నేనే నా చేతులారా నాకు దారి చేసుకున్నాను.

ఆ రాత్రి సీతాపతికి చేసిన బోధ నిరర్థకం కాకపోగా, ఎదురు దెబ్బ కొట్టింది. సీతాపతి సామాన్యుడు కాడు. నేను విస్తుపోయున్నా. నే నేది చెప్పినా, ఆ సమయంలో అసూయాపరు డ్నవుతాను.

మరువాడే ఇల్లు ఖాళీ చేశాను.

• • •

ఈలోగా జరిగిన సంఘటనలలో ముఖ్యమయినవి—నాకు పూనా ట్రాన్స్ ఫర్ కావడము, నన్ను పూర్తిగా అర్థం చేసుకున్న కరుణ నాకు ఇల్లాలు కావడమూను. ఏ ఒడుదుడుకులు లేకుండా నడుస్తున్నాయి రోజులు.

• • •

ఇంటికి వచ్చి సమయ ఆహ్వానం సంగతి చెప్పాను కరుణకి. ఆదివారం నాడు తప్పక వెళదాం అని నిర్ణ యించుకున్నాం.

సీతాపతి సంగతి అడగడంతో సమయ అలా కంగారు పడడానికి కారణం నా కేమీ తోచలేదు. ఎప్పుడు ఆదివారం వస్తుందా అని ఎదురు చూస్తున్నాను — అందుకే.

ఎదురు చూస్తున్న ఆదివారం మళ్లీ వెనక్కి పోయింది. ఆఫీసు పనిమీద అర్జెంటుగా బొంబాయి వెళ్లవలసి వచ్చింది. శుక్రవారం నాడే వెళ్లాను. రావడానికి మూడు రోజులు పట్టింది.

నే రాగానే కరుణ ఒక కవరందిస్తూ, "సమయ రాసింది. మీ వల్ల ఈ ఊరే వదిలి వెళ్లిపోయింది పాపం!" అంది.

మరొక దెబ్బ!

బాబు ఇంగ్లీషులో గజిబిజిగా రాయ బడింది.

"మొన్న నిన్ను చూసినప్పటి నుండి నా మనసులో తుఫాను రేగింది. మళ్లీ నా గతం జ్ఞాపకం వచ్చింది. నీ మీద అపవాదు వేసి మా ఇంటి నుంచి వెళ్ల గొట్టాను. మోసం చేశాను. మీ రూహించినట్లు సీతాపతి పెళ్లి చేసు కుందామని చెబుతూనే దగా చేశాడు. అతని కప్పటికే పెళ్లి అయినట్లు తెలి సింది. సీతాపతివల్ల నా కో బాబు కలిగాడు. నే నెలా తల ఎత్తుకొని బతకగలను? బాబుకోసం నే నింత దూరం వచ్చి ఎలాగో ఉంటున్నాను. సీతాపతి విషయంలో నీకు నేను సరి అయిన జవాబు ఇవ్వలేకపోయాను. కారణం నువ్వు ఊహించుకోవచ్చు. అప్పుడే నిజం చెప్పి, నీ జాలికి ప్రత్య క్షంగా పాత్రురాలవడానికి ఎలాగయినా అభిమానం అడ్డువస్తుంది. అందుకే అబద్ధం చెప్పి రెండో సారి నిన్ను మోసం చేశాను. కానీ, నిజానికి రెండు సార్లూ మోసపోయింది నేనే నని తెలుసుకున్నాను.

నాకు ఈ డిగ్రీ చేత పట్టుకుని ఎక్కడయినా దూరంగా బ్రతుకుతా ననే నమ్మకం ఉంది. మన కలయిక మరెప్పుడో.

పవిత్రులయిననీకు, నీ శ్రీమతికి శుభాకాంక్షలు." ★

న్యాయశాస్త్ర నిబంధనలు బట్టలులాగ ఉండాలి. అవి ఎవరిని సేవించే నిమిత్తం తయారు చేయబడినవో వారు ధరించటానికి సరిపోయే విధంగా ఉండాలి.

—క్లారెన్స్ డారో



దేవీమూర్తి ఫోటో—వి. టి. కుమార్ (బొంబాయి—19)